క్లుప్తంగా

జాతీయ ఉపకార వేతనాలకు ఎంపిక



ఉపకార వేతనాలకు ఎంపికైన మానస, సునయన

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు హెచ్ఎం రామిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థినులు మానస, సునయన ఫిబ్రవరిలో నిర్వహించిన పరీక్షలో సత్తా చాటి ఉపకార వేతనాలకు ఎంపికయ్యారన్నారు. వీరికి ప్రతి ఏటా రూ. 15వేల చొప్పున నాలుగేళ్లు స్కాలర్‌షిప్స్ అందుతాయన్నారు.

ఉపకార వేతనానికి ఆరుగురు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కొలిమిగుండ్ల: జాతీయ ఉపకార వేతనానికి(ఎన్ఎంఎంఎస్) స్థానిక మోడల్ స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రసేనారెడ్డి శనివారం తెలిపారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులు బండి మధు వసంత, షేక్ మహ్మద్ షరీఫ్, రవికుమార్, కల్యాణ్‌బాబు, వెంకట నాగరమ్య, కిరణ్‌తేజ ఎన్ఎంఎంఎస్ స్కాలర్ అర్హత పరీక్షలో ప్రతిభ చాటారన్నారు. వీరికి ఏటా రూ.15 వేలు చొప్పున ఐదేళ్లపాటు ఉపకార వేతనం అందుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

డోన్‌కు చేరిన జీపుజాత

డోన్ టౌన్: కార్మికుల సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మే31న హిందూపురం నుంచి ప్రారంభమైన జీపుజాత శనివారం డోన్ పట్టణానికి చేరుకుంది. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాలరావు, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటయ్య భక్తులకు మజ్జిగ పంపిణీ

బేతంచెర్ల: మండల పరిధిలో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహస్వామిని దర్శించుకునేందుకు వెళ్తున్న భక్తులకు ఆర్ఎస్ రంగాపురం జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు(2001–02) మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

సొంతింటి కల నెరవేర్చుకోవాలి



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు

కోవెలకుంట్ల: నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు పథకం కింద పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి సొంతింటి కల నెరవేర్చుకోవాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు సూచించారు. శనివారం పట్టణ శివారులోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న పక్కాగృహాల నిర్మాణాలను ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, తహసీల్దార్ పుష్పకుమారితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగృహానికి ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 1.80 లక్షలతోపాటు ఉచితంగా 20 టన్నుల ఇసుక, రాయితీపై సిమెంట్, ఇనుప కడ్డీలు, గృహ నిర్మాణ సామగ్రి అందజేస్తోందన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ రాధిక, హౌసింగ్ ఏఈ సుదర్శన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణం

ప్యాపిలి: స్థానిక స్టేట్‌బ్యాంక్‌లో పొదుపు సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణం తీసుకునే సదుపాయం ఉందని స్టేట్‌బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక బ్రాంచ్ స్కేల్ –4గా అప్‌గ్రేడ్ అయినందున ఈ సదుపాయం వర్తిస్తుందన్నారు. గతంలో రూ. 10 లక్షల వరకు మాత్రమే రుణపరిమితి ఉండేదన్నారు. రుణాలు తీసుకున్న పొదుపు సంఘాలు సకాలంలో రుణాలు చెల్లించినట్లైతే తిరిగి రుణం తీసుకునే సమయంలో అవకాశం మేరకు రూ. 20 లక్షల వరకు తీసుకోవచ్చన్నారు. జన్‌ధన్ ఖాతాదారులకూ ముద్రలోన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

● ప్రిన్స్‌పల్ సెక్రటరీ ప్రద్యుమ్నా



భవనం ఎదుట పార్క్ పనులపై సూచనలు చేస్తున్న ప్రద్యుమ్న

డోన్ టౌన్: ప్రభుత్వం చేపట్టిన పక్కా భవనాలు, రోడ్ల పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, రవాణా మరియు రోడ్లు భవనాల శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నా ఆదేశించారు. శనివారం డోన్‌కు వచ్చిన ఆయన పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో రూ.24ఏకోట్లతో చేపట్టిన ఆర్అండ్‌బీ అతిథి గృహాన్ని పరిశీలించారు. అనంతరం భవనం ఎదుట చేపడుతున్న పార్క్‌ను పరిశీలించారు. అలాగే గుత్తి రోడ్డులో రు.20 కోట్లతో నిర్మిస్తున్న బాలుర గురుకుల కళాశాల, వసతి గృహాన్ని పరిశీలించారు. అంతకు మునుపు మండల పరిధిలోని కొత్తకోట గ్రామ సమీపంలో రు.18.50కోట్లతో నిర్మిస్తున్న (ఐటీడీఆర్)హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ శిక్షణా కేంద్రం భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట అర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, ఎఇ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, జిల్లా రవాణాశాఖ అధికారి శివారెడ్డి, డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్ఓ పుల్లయ్య

బనగానపల్లెరూరల్: పరిశ్రమలు స్థాపించే యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీఆర్ఓ పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలుకూరు గ్రామంలో సర్వేనంబర్ 160/2 లో 1.20 హెక్టార్లలో ప్రతిపాదిత క్వారీ లీజు కోసం నిఖిలేశ్వర్ కంబలపాడు ఈడిగ సంస్థ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాఅభిప్రాయ సేకరణ కార్యక్రమంలోపాల్గొన డీఆర్ఓ పుల్లయ్య మాట్లాడారు. పరిశ్రమ యాజమాన్యం ప్రజలకు ఎలాంటి వాయు, శబ్ద, నీటి కాలుష్యం లేకుండా మైనింగ్ చేయాలని, పరిశ్రమ ఆవరణంలో మొక్కలు నాటి సంరక్షించాలని, స్థానికులకు ఉపాధి కల్పించాల న్నారు.పరిశ్రమకు వచ్చే ఆదాయంలో సంబంధిత గ్రా మాల్లో సామాజిక సేవా కార్యక్రమలతో పాటు మౌలికవసతులు కల్పించేందుకు సహకారం అందించాలని సూచించారు. జిల్లా కాలుష్యనియంత్రణ మండలి అధికారి మునిప్రతాప్ మాట్లాడుతూ ఇక్కడి రైతులు, ప్రజలు, పర్యావరణవేత్తలు తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సీఐ మల్లికార్జునగుప్తా, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం



వృద్ధురాలికి కంటి అద్దాలు పెడుతున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లెరూరల్: పట్టణంలో రోటరీ క్లబ్, రోటరీ ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని చెంచుతోటలో రోటరీ క్లబ్, ఐట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాగురాలుకు ట్రై సైకిల్, కంటి ఆపరేషన్ల చేయించుకున్న వారికి కంటి అద్దాల పంపిణి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కాటసాని ఓబులరెడ్డి మాట్లాడుతూ రోటరీ ఐ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఎంతో మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్ల చేసి, కంటి అద్దాలను కూడ పంపిణి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం అక్కడ ఉన్న ధ్యాన పిరమిడ్ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ గౌరవాధ్యక్షులు గాథంశెట్టి వేనుగోపాల్, డాక్టర్ రవికుమార్, సభ్యులు శ్రీరాములు, గాధంశెట్టి మోహన్, బలరామయ్య, చక్రపాణి, మురళి, వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌వలి, విశ్వనాథ్, వెంకటేష్, బచ్చుర మేష్, శ్రీరామవెంకట సుబ్రహ్మణ్యం, రవికుమార్, సత్యం తదితర సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్ ఏఈగా నారాయణ

డోన్ : డోన్ మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా నారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈగా పనిచేసిన మహేష్ కోవెలకుంట్లకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కర్నూలు విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న నారాయణ వచ్చారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నారాయణను ఉంగరాని గుండ్ల సర్పంచ్ చిన్నమద్ది, ఎంపీటీసీ ఓబులేసు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మకొండ సుధాకర్ రెడ్డి, లక్ష్ముంపల్లె రాజేష్ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. పూలమాలతో సత్కరించారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్యాపిలి: జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఏఈ వెంకటేశ్ అన్నారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని స్థానిక జగనన్న కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం దశలవారీగా సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

విద్యార్థికి నగదు అందజేత

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 476 అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి మంగలి నరసింహులుకు రూ.10 వేల ప్రోత్సాహక నగదును నందవరం చౌడేశ్వరిమాత భక్త సంఘ నిత్యాన్నదాన సేవ సంస్థ సెక్రటరీ సన్నాల రామేశ్వరరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సన్నాల రామేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రోత్సాహక నగదును నిత్యాన్నదాన సేవ సంస్థ అధ్యక్షుడు పి.గోపాల్‌రెడ్డి సహకారంతో అందజేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరళిరెడ్డి, నందన చక్రవర్తి, సేవా సమితి సెక్రటరీ పీబీ గణేష్ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్: గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పట్టణానికి మంచి నీటిని సరఫరా ప్రధాన పైపులైన్‌కు అబ్బిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పనులు చేస్తుండగా పైపులైన్‌కు రంధ్రం పడింది. మరమ్మతుల మూలంగా ఆదివారం పట్టణంలో మంచినీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ సిబ్బంది శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

దుకాణాల్లో చోరీ

బనగానపల్లె: పట్టణంలో వేర్వేరు దుకాణాల్లో జరిగిన చోరీలు దుండగులు రూ.2.74లక్షలు అపహరించారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు బేతంచర్ల రహదారిలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో శుక్రవారం తెల్లవారు జామున రూ.2.14 లక్షలు, అలాగే నంద్యాల రోడ్డులోని ఆయుర్వేద వైద్యశాల సమీపంలో శ్రీ షిరిడిసాయి ఐరన్ ట్రేడర్స్ దుకాణంలో సుమారు రూ.60 వేలు చోరీ జరిగింది. రెండు ప్రాంతాల్లోనూ దుకాణాల పైభాగంలోని ఐరన్ రేకులను భారీ రంధ్రం వేసి లోనికి ప్రవేశించి, చోరీకి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామిరెడ్డి దుకాణాలను పరిశీలించారు. కర్నూలు నుంచి క్లూస్ టీ ం, డాగ్ స్క్వాడ్ బృందం దుకాణాలను పరిశీలించాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

సంజామల: మండల పరిధిలోని గిద్దలూరు గ్రామానికి చెందిన ఎర్రజొన్న శ్రీరంగడు(40) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ప్రతాప్ అందించిన సమాచారం మేరకు శ్రీరంగడు మద్యానికి బానిసై గ్రామంలో అప్పులు చేశాడు. అప్పుల బాధలతో జీవితంపై విరక్తి చెంది ఉదయం 6 గంటల సమయంలో విషపూరిత గుళికలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కోయిలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోలుకోలేక ఉదయం 8.30 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య నీలవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ ప్రతాప్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

అవుకు: మండల పరిధిలోని ఓబుళాపురంలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బోయ లక్ష్మీ ప్రసన్న (27) ఇంట్లో ఎవ్వరూలేని సమయం చూసి క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

డోన్ : స్థానిక రైల్వేస్టేషన్ బయట గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తి(56) మృతిచెందగా ద్రోణాచలం సేవాసమితి ఆత్మబంధువు సభ్యులు శనివారం అంత్యక్రియలు చేశారు. సేవాసమితి సభ్యులు షాధిఖాన రాజు, సుధాకర్, హోంగార్డు గిడ్డయ్య, రాము సంప్రదాయబద్ధంగా మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి బాబు, మల్యాల శ్రీనివాసరెడ్డి, రాజయ్యగౌడ్ ఆర్థిక సాయం చేశారని సభ్యులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఈ, స్పెషల్ ఆఫీసర్లు

సంజామల: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునే చూడాలని సంబంధిత అధికారులకు డీఈ కృష్ణారెడ్డి, నియోజవర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీఓ నాగ కుమార్ సూచించారు. హౌసింగ్ డే పురస్కరించుకుని ఆకుమల్ల గ్రామం జగనన్న కాలనీ లేఅవుట్లను శనివారం వారు సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకుని రావాలన్నారు. బిల్లులు సకాలంలో మంజూరువుతున్నాయని, ఎవరైనా ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టకుంటే వెంటనే చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి, గౌరిగారి వెంకటేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఉయ్యాలవాడ ఖాసిం బాషా, ఏఈ బాల చంద్రుడు, పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్‌రెడ్డి ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రేమ్ రాజు, హౌసింగ్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చెయ్యండి..

అవుకు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హౌసింగ్ డీఈ క్రిష్ణారెడ్డితో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్‌లు, వీఆర్ఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలోనూ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అనంతరం అవుకు పట్టణ సమీపంలో ఉన్న జగనన్న కాలనీని సందర్శించి గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఏవీ క్రిష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఈఏలు సుధీర్ కుమార్, సుబ్రహ్మణ్యం, అమిరూన్, మౌనిక, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈఓగా సుధాకర్ రెడ్డి



డోన్ టౌన్: డోన్ డిప్యూటీ డీఈఓగా సుధాకర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించే క్రిష్టఫర్ కడప జిల్లా జమ్ములమడుగు ఎంఈఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గుంటూరు డి ప్యూటీ డీఈఓగా పని చేస్తున్న సుధాకర్ రెడ్డిని నియమిస్తు ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన సుధాకర్‌రెడ్డి ని ఎంఈఓ ప్రభాకర్, పులువురు హెచ్ఎంలు మ ర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరామిరెడ్డి



మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను కలిసిన కమిషనర్ వెంకటరామి రెడ్డి

డోన్ : డోన్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకటరామిరెడ్డి శనివారం తన చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ సమస్యలపై చర్చించారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు అనంతపురం రీజనల్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పుట్టపర్తిలో కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డి ఇక్కడికి వచ్చారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన బడి నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ అన్నారు. శనివారం పట్టణంలోని అమ్మవారిశాలలోస్థానిక ఎంఈఓ సోమశేఖర్ ఆధ్వర్యంలో డోన్ డివిజన్‌లోని మండలాల హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మన బడినాడు–నేడు పనుల పురోగతిపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్లు, మంచినీటి వసతి, విద్యుత్, మేజర్, మైనర్ కిచెన్ షెడ్లకు సంబంధించిన పన్నులంటిని త్వరితగతిన పూర్తి చేసేలా హెచ్ఎంలు బాధ్యత తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తి చేసి సౌకర్యంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ లలితా కుమారి, అవుకు, ప్యాపిలి, కోవెలకుంట్ల ఎంఈఓలు శ్రీధర్, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో నెలకొన్న తాగునీటి సమస్యకు శనివారం రామ్‌కో సిమెంట్ కంపెనీ పరిష్కారం చూపింది. గ్రామంలో 90 వేల లీటర్ల సామర్థ్యం ఓవర్‌హెడ్ ట్యాంక్ ఉంది. గ్రామానికి దూరంలో ఉన్న బోరు నుంచి ట్యాంక్‌కు నీళ్లు నింపడం కష్టంగా మారింది. కుళాయి కనెక్షన్‌లు ఎక్కువగా ఉండటంతో పలు కాలనీలకు నీటి సరఫరా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతుండేవాళ్లు. ఈ సమస్యను రామ్‌కో కంపెనీ ప్రతినిధులు సామాజిక బాధ్యత కింద కొత్తగా 500 అడుగుల మేర బోరు వేయించారు. మోటార్ అమర్చి,పైపు లైన్ ఏర్పాటు చేసి ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటి సరఫరాను రామ్‌కో ప్రతినిధులు ప్రారంభించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు రామ్‌కో యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

కోవెలకుంట్ల: ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ప్రిన్సిపాల్ కేశవరావు అన్నారు. శనివారం స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగులు, బాటిల్స్ వినియోగించడం మూలంగా వాతావరణ కాలుష్యం ఏర్పడి పర్యావరణ పరిరక్షణకు ముప్పు కలుగుతుందన్నారు. వీటి వినియోగంతో జరిగే పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.



రహిమానుపురం, తవిసి కొండ వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, సర్పంచ్‌లు



హెచ్‌కొట్టాల గ్రామంలో వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం



డోన్‌లో వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం



బూరుగులలో వలంటీర్లను సన్మానించిన దృశ్యం

వలంటీర్లు ప్రభుత్వ రథసారథులు

బేతంచెర్ల: సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వలంటీర్లు ప్రభుత్వ రథసారథులుగా నిలిచారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని గూటుపల్లె, రహిమానుపురం, తవిసికొండ, హెచ్ కొట్టాల గ్రామాల్లో ఎంపీడీఓ వెంగన్న , గ్రామ సర్పంచ్‌లు శ్రీరాములు, ప్రమీలమ్మ, బండి కాటిలక్ష్మిదేవి, లక్ష్మిదేవి ఎంపీటీసీలు రంగస్వామి, రత్నమ్మ ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ, ఎంపీడీఓ వలంటీర్లకు పురస్కారాలు, మెడల్స్ అందజేసి శాలువాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకవచ్చిన గ్రామ వలంటీర్ వ్యవస్థ పరిపాలనలో విప్లవానికి నాందిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రంగస్వామి, శివనాగయ్య, సుగుణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బండికాటి వెంకటేశ్వర్‌రెడ్డి, గూని నాగరాజు, వెంకట స్వామి, మోహన్‌రెడ్డి, భరణి, శివుడు, సుధాకర్,తిరుమలేశ్వర్‌రెడ్డి, శేఖర్, రవి, రామయ్య, వెంకట్రాముడు, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డోన్ టౌన్: వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని యు.కొత్తపల్లె సచివాలయంలో వలంటీర్లను ఘనంగా సన్మానించారు. వలంటీర్లకు ప్రసంసా పత్రాలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్య మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, మిన్నల్లహుస్సేన్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు

ప్యాపిలి: వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులని గార్లదిన్నె సర్పంచ్ సీమ మనోహరమ్మ, బూరుగల వైఎస్సార్ సీపీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, కర్నూలు జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాధవరం, బూరుగల గ్రామ సచివాయాల్లో శనివారం వలంటీర్లకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా వలంటీర్లు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని, అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తున్న వలంటీర్లకు ప్రభుత్వం సేవావజ్ర, సేవరత్న, సేవామిత్ర అవార్డులతో సత్కరించడం హర్షణీయం అన్నారు.

రేపటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ పూజలు

బనగానపల్లెరూరల్: మండలంలోని జ్వాలాపురంలో నూతనంగా నిర్మించిన గుడిలో శ్రీ మారెమ్మ, కుంటమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ పూజలు రెండురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు శనివారం తెలిపారు. 4వ తేదీ ఉదయం మహాగణపతి పూజ, స్వస్తిపుణ్యాహవాచనం, ఆస్థి సంగ్రహణం, వాస్తు హోమాలు, జలాధివాసం తదితర పూజలు, సాయంత్రం గ్రామోత్సవం, రాత్రి చెక్క భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 5వ తేదీన ప్రత్యేక పూజల అనంతరం విగ్రహాల ప్రతిష్ఠ ఉంటుందని వివరించారు.